పాలకుర్తి

# వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 128 | వరంగల్ | గురువారం, 29 జనవరి 2026 | పేజీలు : 02



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




## గద్దెపైకి సారలమ్మ ఆగమనం

- మేడారం జాతరలో తొలి ఘట్టం పూర్తి
- నేడు సమ్మక రాకతో జాతర పరిపూర్ణం

భక్తజన సందోహం నడుమ ములుగు జిల్లా మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. జాతర తొలిరోజు కన్నెపల్లి నుంచి సారలమ్మ దేవత గద్దెపైకి రాకతో మహాజాతర అంకురార్పణ జరిగింది. కన్నెపల్లి నుంచి హనుమంతుని రక్షా కవచం (నీడ) లో సారలమ్మ దేవత బయలుదేరి అర్ధరాత్రి మేడారం గద్దెలకు చేరుకున్నారు. అంతకుముందు బుధవారం ఉదయం సమ్మక్క, సారలమ్మ పూజారులు గద్దెల వద్దకు చేరుకుని పుట్టమన్నుతో గద్దెలను అలికి శుద్ధి చేశారు. అదేవిధంగా కొండాయి నుంచి గోవిందరాజులు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులను పూజారులు మేడారం గద్దెలపైకి తీసుకువచ్చి ప్రతిష్టించారు. నేడు జాతరలో మహా ఘట్టం జరుగనుంది.

- పాలకుర్తి వాణి, మేడారం



పాలకుర్తి వాణి | 2 | epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 29 జనవరి 2026

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన వరంగల్ కలెక్టర్



**పాలకుర్తి వాణి, వరంగల్ :** వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాల్ కార్యాలయాల్లో మున్సిపల్ వార్డు ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ముందుగా ఫ్రీ స్క్రూటినీ, హెల్ప్ డెస్క్ ను సందర్శించి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఏమైనా అనుమానాలు ఉంటే హెల్ప్ డెస్క్ ద్వారా నివృత్తి చేయాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వార్డుల నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో ఆర్ వో లతో మాట్లాడి నామినేషన్లు తీసుకునేందుకు ఏమేమి ఏర్పాట్లు చేశారని, అవసరమైన అన్ని పత్రాలు, వార్డు రిజిస్టర్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను సూచించారు. నామినేషన్ల స్క్రూటినీ సమయంలో ఎక్కువ మంది అభ్యర్థులు వస్తే ఎలా చేస్తారనీ ప్రశ్నించగా ఒక్కొక్కరిని పిలుస్తామని మిగతా వారు వేచి ఉండేందుకు బయట షామియానాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ--- జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట మున్సిపాలిటీల ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల్లో నేటి (బుధవారం) నుంచి నామినేషన్ల స్వీకరణ కోసం అన్ని రకాల సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని, నామినేషన్ల ఉప సంహారణ తర్వాత వచ్చే నెల 11న పోలింగ్ జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాల నిఘాలో జాతర మార్గం

పాలకుర్తి వాణి, హనుమకొండ: మేడారం మహాజాతర వేళ భక్తుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణే లక్ష్యంగా పోలీస్ శాఖ అత్యాధునిక నిఘా ఏర్పాటు చేసింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి గద్దెల వరకు ప్రతి వాహనం కదలికలను కెమెరాల్లో బంధించనున్నారు. ఇందుకోసం ట్రై సిటీ పరిధిలో 715, మేడారం మార్గంలో 530 సీసీ కెమెరాలను అమర్చి, కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగినా క్షణాల్లో గుర్తించేలా వ్యవస్థను సిద్ధం చేశారు. కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వాటిని పరిశీలించారు.

## మేడారం జాతర ట్రాఫిక్ పై వరంగల్ సీపీ నజర్

బుధవారం నుంచి ప్రారంభమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వరంగల్ నగరం నుండి మేడారం గద్దల వరకు కొనసాగే రోడ్డు మార్గంలో రద్దీని సిపి పరిరక్షించారు. వాహనాల రాకపోకలపై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పస్రా, తాడ్వాయి, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కొనసాగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఆయా సెక్టార్ అధికారులకు సీపీ పలు సూచనలు చేసి విజయవంతం చేయాలని సూచించారు.

# మంచి కార్యకర్తను కోల్పోయాం : బీఆర్ఎస్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బమ్మెర గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పేకటోజు కుమారస్వామి అనారోగ్యంతో బుధవారం మరణించగా వారి పార్థివ దేహానికి పూలమాల వేసి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించి వారికీ మనోధైర్యాన్ని కల్పించారు. బొమ్మెర బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధార నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, బత్తిని సౌమ్య మదన్ మోహన్, మండల యువజన నాయకులు, జోగు గోపి, బమ్మెర బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాచర్ల ఎల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, రంగినేని సత్యనారాయణ, సీనియర్ నాయకులు, యన్నకూస యాకయ్య, మండల రైతు ప్రచార కార్యదర్శి, జంపాల రాజు, బిఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి, వల్లెపు సోమయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, జోగు అంజయ్య, 4వ వార్డు సభ్యులు, దేవసాని నరేష్, సోషల్ మీడియా వారియర్, రాపోలు విష్ణు, సీనియర్ నాయకులు, వంగాల గణేష్ సోషల్ మీడియా తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరుని దర్శించుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారికి వైదిక సంప్రదాయాల ప్రకారం అభిషేకం నిర్వహించి, అనంతరం ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో స్వామివారి దర్శనం అనంతరం ఆలయ పూజారులతో కలిసి పాలకుర్తి ప్రజల శ్రేయస్సు, రాష్ట్రాభివృద్ధి, ప్రాంతంలో శాంతి-సమృద్ధి నెలకొనాలని స్వామివారిని ప్రార్థించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే అంశాలపై పూజారులు స్థానికతో మాట్లాడి, ఆలయ పరిరక్షణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రారంభమైన సీఎం కప్ క్రీడలు

**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** రెండవ విడత సీఎం కప్ క్రీడల్లో భాగంగా మండల కేంద్రంలోనీ పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖోఖో , వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో నెల్లుట్ల జానకి, ఎంపీడీవో భోజన పల్లి లావణ్య, పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# కంప్యూటర్ ఆపరేటర్లకు జీతాలు చెల్లించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు నాలుగు నెలల జీతం చెల్లించాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు జనగాం జిల్లాలో ఈపంచాయతి కంప్యూటర్ ఆపరేటర్లము గౌరవ అడిషనల్ కలెక్టర్, పంచాయతి అధికారి, జనగాం ని కలిసి బకాయి (4) నెలల జీతాలు కమీషనర్ కార్యాలయము నుండి విడుదల చేయాలని అన్నారు. విడుదల కాకపోతే ౦10.2.2026 తర్వాత విధులను భహిష్కరిస్తామని వినతిపత్రం అందజేశారు.

# గాలి కుంటు వ్యాధుల నివారణకు టీకాలు

**పాలకుర్తి వాణి, పెద్దవంగర :** మండలంలోని పోచంపల్లి సెంటర్ గోపాల మిత్ర పరిధిలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక పశు వైద్య అధికారి డాక్టర్.బి రాజశేఖర్ VAS సోమారం ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ అవకాశాన్ని పాడి రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఉషయ్య, సుభాష్ చంద్ర బోస్, ఎర్రగోర్ల రమేష్, విజయడైరీ చైర్మన్ రాసాల సమ్మయ్య, మేనేజర్ ch రమేష్ యాదవ సంఘ సభ్యులు కేశబోయిన మల్లయ్య, పల్లె కోమురుమల్లు, LSA అనిల్ గోపాలమిత్ర సూపర్వైజర్ M.అనిల్ , గోపాల మిత్రులు N వెంకన్న,B చంద్ర శేఖర్,OS హసన్, శ్రీనివాస్, గ్రామ పాడి రైతులు ఆబోతు యాకయ్య, వల్లపు సంపత్ తుర్క సుధాకర్, శ్రీనివాస్, నారాయణ, నవీన్, సతీష్ సోమ్ బాబు, బయ్యన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341